

దోమ : మోత్కూర్‌లో బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 9 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపునకు కృషి చేయాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే సమక్షంలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్, నాయకులు శ్రీను, శివకుమార్, అనంతయ్యతోపాటు వారి అనుచరులు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కారెక్కిన కమలం పార్టీ నాయకులు**

దోమ : మండల పరిధిలోని మోత్కూరుకు చెందిన ఉపసర్పంచ్, బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్‌రావు, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావుతో పాటు 60మంది నాయకులు గురువారం ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే బాస్పల్లి, జహంగీర్‌సాబ్ తండాకు చెందిన పలువురు యువకులు జడ్పీటీసీ నాగిరెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, పార్టీ అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, యువ నాయకులు మశ్చేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మోత్కూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్, శశిధర్‌రెడ్డి, సుధాకర్ రెడి, సలీం, తజ్జమూల్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా

వికారాబాద్, నవంబర్ 9 : గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తూ తండాల అభివృద్ధికి పాటుపడే కేసీఆర్ సర్కారును మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యాలయంలో గిరిజన సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా వికారాబాద్ నియోజకవర్గంలోని పలు తండాల్లో ప్రచారం చేశామన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, గిరిజనులను ఓట్లు అడిగే అధికారం బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. తండాల్లో గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరిచే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తండాలు చీకట్లో ఉండేవని, సరైన రవాణా సౌకర్యం నీటి వసతి లేక తండాల ప్రజలు నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమంలో భాగంగా తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీస వసతులు కల్పించడం అభినందనీయని వారు కొనియాడారు. బీఆర్ఎస్‌కే మద్దతు ఇద్దామని వారు కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సుదీర్ చక్రవర్తి భరత్ నాయక్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు వడ్ల నందు, దేవదాసు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రోహిత్ నాయక్, రాష్ట్ర కళా సాంస్కృతిక శాఖ కన్వీనర్ అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సారుకే మరోసారి పట్టం కట్టాలి**

పూడూరు : తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ సార్‌కే ఓట్లు వేసి పట్టం కట్టాలని గిరిజన (ఓయూ) విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్, (విద్యా మౌలిక వసతుల మాజీ చైర్మన్) పరిగి ఎన్నికల ఇన్‌చార్జి జి.నాగేందర్‌గౌడ్, ఎంపీపీ మల్లేశం, రాష్ట్ర నాయకుడు వెంకట్ బంజారా, లోకేశ్‌నాయక్, రోహిత్‌నాయక్, సుధీర్‌చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలంలో గిరిజనుల ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో గిరిజనులు, తండాలను ఎవరూ పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా తే గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేశారని కొనియాడారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు అందజేసినట్లు తెలిపారు. గతంలో తండాల్లో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు పుష్కలంగా అందుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గిరిజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓట్లు వేయనున్నట్లు తెలిపారు. వీరితో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, రహీస్‌ఖాన్, పరిగి డివిజన్ గిరిజన నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నవాజ్‌రెడ్డి, అన్వర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# కలిసి నడుస్తాం

**కాంగ్రెస్, బీజేపీలను వీడి గులాబీ గూటికి చేరుకున్న నాయకులు**

- ఇక నుంచి బీఆర్ఎస్‌కే మా మద్దతు
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయాం.. మరోసారి మోసపోరాదని తిరిగి గులాబీ తీర్థం పుచ్చుకున్న నాయకులు
- పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన షాద్‌నగర్, పరిగి, తాండూరు, వికారాబాద్ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, కొప్పుల మహేశ్‌రెడ్డి, పంజుగుల రోహిత్‌రెడ్డి, మెతుకు ఆనంద్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే దళారులదే రాజ్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కొత్తూరు, నవంబర్ 9 : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు, మోసపూరిత హామీలను నమ్మి ఓటేస్తే పైరవీకారులు, దళారుల రాజ్యం వస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ నాయకుడు పెంటనోళ్ల గణేశ్‌తో పాటు మరో 50 మంది యువకులు గురువారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయాయని, మరోసారి మోసపోరాదనే తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నామని పెంటనోళ్ల గణేశ్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. పదేండ్ల కాలంలో షాద్‌నగర్ నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, నాయకులు ఎమ్మె సత్యనారాయణ, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, పెంటోనోళ్ల యాదగిరి, సర్పంచ్ అజయ్‌నాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ ఆశోక్



బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన బొప్పి సురేశ్

తాండూరు, నవంబర్ 9: పార్టీ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి కోరారు. గురువారం యూత్ కాంగ్రెస్ తాండూరు అధ్యక్షుడు బోయ అశోక్, బీజేపీ నాయకుడు బొప్పి సురేశ్‌తో పాటు పలువురు నేతలు, యువకులు, ప్రజలు రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని పార్టీలో చేరిన నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బంగారు తెలంగాణ సాధనకు కృషి చేసేందుకు తాండూరు నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీ నేతలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి

### ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్



ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ మహిళలు

ధారూరు, నవంబర్ 9 : తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం బీఎస్పీ అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆర్.నర్సమ్మారాజారత్నం 40మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని ఎబ్బనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు బి.మల్లేశం, ధారూరు స్టేషన్‌కు చెందిన యువ నాయకులు రాములు, సురేశ్, బాలకృష్ణ, రాజేశ్, పవార్, వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు రామయ్యగూడకు చెందిన బీజేపీ యువ నాయకులు యు.బాల్‌రాజ్, ఎం.నర్సింహులు, సి.నర్సింహులు, వినోద్, సీహెచ్.లక్ష్మణ్ వారి అనుచరులు 100మందితో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

## వికారాబాద్‌కు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు



ఎన్నికల పరిశీలకులతో సమావేశమైన కలెక్టర్, ఎస్పీ తదితరులు

వికారాబాద్, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సాధారణ, పోలీస్ పరిశీలకులు సుధాకర్ గ్యాలగ్నో, పి.ఆకాశ్, ఠాకూర్ తాప గురువారం వికారాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకు సుధాకర్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాలకు పి.ఆకాశ్ సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యవహార శైలిని పోలీస్ పరిశీలకులు ఠాకూర్ తాప పరిశీలిస్తారని తెలిపారు. పరిశీలకులను స్వాగతించిన వారిలో ఎస్పీ కోటిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, తాండూరు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, డీఆర్‌డీవో కృష్ణన్, డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర ఉన్నారు.